మెరిట్ ఉన్నా డీలర్‌షిప్ దక్కలే..

- ఇంటర్వ్యూలో వ్యక్తిగత వివరాలడిగారు
- ఆన్సర్ షీట్‌పై ఇన్విజిలేటర్ సైన్‌లేదు
- పరీక్ష, ఇంటర్వ్యూ, ఎంపిక విధానం అనుమానం
- తిమ్మాపూర్‌లో బాధితుడి ఆరోపణ

ఎల్లారెడ్డిపేటలో మెరిట్ జాబితాను చూపుతున్న జగన్

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 10: తనకు మెరిట్ మార్కులున్నా డీలర్‌షిప్ దక్కలేదని తిమ్మాపూర్‌కు చెందిన మాలోత్ జగన్ ఆరోపించారు. గురువారం పరీక్ష, ఇంటర్వ్యూ, ఎంపిక విధానంపై అనుమానం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. గత నెల 15వ తేదీన పరీక్ష నిర్వహించగా జవాబు పత్రంపై కనీసం ఇన్విజిలేటర్ సంతకం కూడా లేకపోవడం, ఆన్సర్ షీట్‌లో బబ్లింగ్ కాకుండా టిక్ మార్క్ విధానం కూడా అనుమానంగా ఉందన్నారు. తిమ్మాపూర్ డీలర్‌షిప్ కోసం మొత్తం 22 మంది అభ్యర్థులు హాజరు కాగా ఐదుగురిని ఇంటర్వ్యూకు ఎంపిక చేశారు. ఇందులో మాలోత్ జగన్‌కు 38, అజ్మీరా రాజునాయక్ తండ్రి గుండ్యాకు 37, అజ్మీరా రాజు తండ్రి రాజయ్యకు 35, భూక్యా పద్మకు 34, భూక్యా సంతోష్‌కు 32 మార్కులు రాగా వీరు సెప్టెంబర్ 21న ఇంటర్వ్యూకు హాజరయ్యారు. కాగా ఈ ఇంటర్వ్యూలో కేవలం వ్యక్తిగత వివరాలు మాత్రమే అడిగారని ఇంటర్వ్యూకు హాజరైన అభ్యర్థులు తెలిపారు. ఇందులో వరుసగా 38, 37 మార్కులు వచ్చిన వారికి కాకుండా 34 మార్కులు వచ్చిన అభ్యర్థి ఎలా ఎంపికవుతారని ప్రశ్నించారు. పరీక్ష నిర్వహణ నుంచి ఎంపిక వరకు తప్పుల తడకగా డీలర్‌షిప్పు నియామక ప్రక్రియ జరిగినట్లు ఆరోపించాడు. డీలర్‌షిప్పు కోసం మరోమారు పారదర్శకంగా ప్రక్రియను చేపట్టాలని అధికారులను కోరాడు.

కేసీఆర్ నగర్ వాసులకు ఫైనాన్స్ సంస్థల ఇబ్బందులకు చెక్

- నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 10: తంగళ్లపల్లి మండలం మండెపల్లి శివారులోని కేసీఆర్‌నగర్(డబుల్ బెడ్రూం ఇళ్ల సముదాయం)లో అప్పులు తీసుకున్న వారికి ఇక ఫైనాన్స్ సంస్థల నుంచి ఇబ్బందులు తప్పనున్నాయి. ఈనెల 8న కేసీఆర్‌నగర్‌లో రుణాలు అందించిన ఫైనాన్స్ సంస్థ మహిళల నివాసాల్లో తిష్టవేసి, వసూళ్ల కోసం వేధింపులకు గురిచేసిన విషయం తెలిసిందే. 'పండుగ పూట పరేషాన్' పేరిట నమస్తే తెలంగాణలో ప్రచురితమైన కథనానికి స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంఘటన విషయంపై ఆరా తీశారు. ఆయన ఎల్‌డీఎం మేనేజర్ మల్లికార్జున్‌ను విచారణకు ఆదేశించారు. దీంతో సదరు ఫైనాన్స్ సంస్థ (ఫస్టన్ మైక్రో ఫైనాన్స్ లి.) ప్రతినిధులకు ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించరాదని సూచించారు. అంతేకాదు లోన్ రికవరీ ఏజెంట్లు ఆర్‌బీఐ గైడ్ లైన్స్‌ను అనుసరించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో మహిళలకు ఊరట లభించినట్లైంది.

ఊపందుకున్న జిల్లా ఆర్యవైశ్య మహాసభఎన్నికల ప్రచారం

వేములవాడ, అక్టోబర్ 10: ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్ష పదవికి ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. వేములవాడ డివిజన్‌కు ఈసారి అధ్యక్ష పదవి కోసం అవకాశం కల్పించడంతో బుస్సా దశరథం, కట్కూరి శ్రీనివాస్ ఎన్నికల్లో అధ్యక్ష స్థానానికి పోటీపడుతున్నారు. ఈనెల 13వ తేదీ ఆదివారం జిల్లా కేంద్రంలో ఎన్నిక నిర్వహించనుండగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. జిల్లాలో మొత్తం 142 మంది అధ్యక్ష స్థానానికి ఎన్నికల్లో ఓటు వినియోగించుకునే అవకాశం ఉంది. అయితే జిల్లా అధ్యక్ష స్థానాన్ని దక్కించుకునేందుకు పోటీలో ఉన్న అభ్యర్థులు ఓటర్లకు విందులు, బహుమతులను అందజేస్తూ ప్రసన్నం చేసుకునేందుకు కసరత్తు చేస్తున్నారు. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇరువురు అభ్యర్థులు విలువైన బహుమతులను అందజేస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. అసలే దసరా పండుగ కావడంతో ఇందులో ఒకరు గోల్డ్‌కాయిన్ ఇస్తుండగా మరో అభ్యర్థి సిల్వర్ ప్లేట్‌తోపాటు వాసవి అమ్మవారి విగ్రహాన్ని కూడా అందిస్తున్నట్లుగా ఆర్యవైశ్య సామాజిక వర్గంలో జోరుగా చర్చ జరుగుతోంది. బహుమతులు పంపిణీ చేస్తూ విందు భోజనాలు మందు పార్టీలు నిర్వహిస్తున్న అభ్యర్థులు ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.

యువత బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి

- ఐపీఎస్ అధికారి భూక్యా రాంరెడ్డినాయక్

రుద్రంగి, అక్టోబర్ 10 : యువత మత్తును వదిలి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఐపీఎస్ అధికారి భూక్యా రాంరెడ్డినాయక్ సూచించారు. గురువారం రుద్రంగి మండలం బడితండా గ్రామంలో నిర్వహించిన హాఫ్ మారథాన్ కార్యక్రమానికి భూక్యా రాంరెడ్డినాయక్ ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులు మహేందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అనంతరం మారాథాన్ విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అజ్మీరా రాములునాయక్, మాలోత్ నరహరినాయక్, భూక్యా రాజునాయక్, అజ్మీరా రాందాస్, భూక్యా హజునాయక్, డాక్టర్లు ప్రకాశ్, రఘుపతి, ఫిరోజ్, నాయకులు జగన్, నరేశ్, రాందాస్, నిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

ముస్తాబాద్, అక్టోబర్ 10 : బతుకమ్మ, దసరా వేడుకల్లో ఎవరైనా ప్రజలకు ఇబ్బందులు కల్గించేలా ప్రవర్తించినా, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ గణేశ్ పేర్కొన్నారు. బతుకమ్మ, దసరా సందర్భంగా గ్రామాల్లో ఆయన యువతకు కౌన్సెలింగ్ ఇచ్చారు. గురువారం మండలంలోని తెర్లుమద్దిలో స్థానిక నాయకులు, యువతతో మాట్లాడారు. బతుకమ్మ ఆడుకునే ప్రదేశాల వద్ద ఎవరైనా మద్యం తాగినా, రాష్ డ్రైవింగ్ చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

గంభీరావుపేటలో 25 హైమాస్ట్ లైట్ల ఏర్పాటు

గంభీరావుపేట, అక్టోబర్ 10: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో నూతనంగా 25 హైమాస్ట్ లైట్లను ఎస్‌డీఎఫ్ నిధులతో గురువారం ఏర్పాటు చేశామని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హమీద్ తెలిపారు. లక్ష రూపాయల చొప్పున 25 ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసుకున్న హైమాస్ట్ లైట్లను మండల అధ్యక్షుడు హమీద్ ప్రారంభించారు. ఇక్కడ ఏఎంసీ చైర్‌పర్సన్ కొమిరిశెట్టి విజయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, నేతలు రాజులు, మల్లయ్య, అక్కపల్లి బాలయ్య తదితరులున్నారు.

సొంత డబ్బులతో హైమాస్ట్ లైట్ల బిగింపు

బోయినపల్లి, అక్టోబర్ 10: బోయినపల్లి మండలం బూర్గుపల్లి విజయనగరి కాలనీలో గురువారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గడ్డం తిరుపతిరెడ్డి సొంత డబ్బులతో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేశాడు. గురువారం ఉదయం హైమాస్ట్ లైట్లను కొనుక్కొచ్చి బిగించి విద్యుత్ కనెక్షన్ ఇప్పించాడు. దీంతో కాలనీ వాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులు గడ్డం తిరుపతి రెడ్డి, డబ్బు వెంకట్ రెడ్డి, జుట్టు భూమయ్య, నాయకులు జంపుక ఆనంద్ ఉన్నారు.

వేములవాడ రూరల్ : హన్మాజీపేటలో బతుకమ్మలు అడుతున్న మహిళలు

బోయినపల్లి : బతుకమ్మ ఆడుతున్న మహిళలు

పూల పండుగ

- ఆనందోత్సాహాలతో వేడుకలు
- జిల్లా వ్యాప్తంగా ఆడిపాడిన మహిళలు

ఎల్లారెడ్డిపేట: పోతిరెడ్డిపల్లిలో వర్షంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

గంభీరావుపేట : బతుకమ్మ ఆడుతున్న మహిళలు

చందుర్తి :బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఇల్లంతకుంట: మండలంలోని అనంతారంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సిరిసిల్ల టౌన్: మానేరు తీరంలో బతుకమ్మ ఘాట్ వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సిరిసిల్ల మానేరు వాగులో బతుకమ్మ నిమజ్జనం చేస్తున్న యువతి

జిల్లాలో గురువారం సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు సంబురంగా నిర్వహించుకున్నారు. తీరొక్క పూలతో పేర్చిన సద్దుల బతుకమ్మలను ప్రధాన కూడళ్లలో పెట్టి ఆడిపాడారు. యువతులు కోలాటాల మధ్య దాండియా ఆడుతూ సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను గ్రామ శివారులోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. చెరువు గట్టుల వద్ద మహిళల వాయినాలను ఒకరినొకరు ఇచ్చి పుచ్చుకుంటూ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. సాయంత్రం వేళలో వర్షం కురవడంతో మహిళలు ఇబ్బందులు పడ్డారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో అవస్థలు పడ్డారు. వర్షం ఆగిన వెంటనే మళ్లీ బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు. సిరిసిల్ల పట్టణంలోని మానేరు తీరంలోని బతుకమ్మ ఘాట్ వద్ద సందడి వాతావరణం నెలకొన్నది. బతుకమ్మ ఘాట్‌లో వాటర్ ఫౌంటేన్, డీజే పాటలపై ఆడిపాడి సందడి చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిపాడారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి తదితరులున్నారు.

-సిరిసిల్ల టౌన్/గంభీరావుపేట,/ఎల్లారెడ్డిపేట/ కోనరావుపేట/ ముస్తాబాద్/బోయినపల్లి/ వేములవాడ రూరల్/ రుద్రంగి/చందుర్తి/సిరిసిల్ల రూరల్/ఇల్లంతకుంట, అక్టోబర్ 10

ఇల్లంతకుంట : దాచారంలో బతుకమ్మలతో చిన్నారులు

సిరిసిల్ల పట్టణంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల రూరల్ : తంగళ్లపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఇల్లంతకుంట : దాచారంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

రుద్రంగి : బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కోనరావుపేట : మామిడిపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సీఎంను కలిసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, అక్టోబర్ 10: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలో, వేములవాడ రాజన్న ఆలయ పరిధిలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు, రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం త్వరలోనే జిల్లాలో పర్యటిస్తానని తెలిపారు. యారన్ డిపో మంజూరుపై కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లాలో భారీ వర్షం

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 10 (నమసే తెలంగాణ) : జిల్లాలో గురువారం వర్షం దంచి కొట్టింది. అరగంట పాటు ఈదురు గాలులతో కూడిన వర్షం అతలా కుతలం చేసింది. సిరిసిల్ల నియోజకవర్గంలోని పలు మండలాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు జరిగాయి. సాయంత్రం అయిదు గంటలకు బతుకమ్మలను తీసుకొని రోడ్లపైకి వచ్చిన మహిళలు వర్షంతో ఇబ్బంది పడ్డారు. సిరిసిల్ల, గంభీరావుపేట, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, వేములవాడ, రుద్రంగి, చందుర్తి, కోనరావుపేట, బోయినపల్లి మండలాల్లో పదిహేను నిమిషాల పాటు వర్షం కురువగా, సిరిసిల్ల పట్టణంలో భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. కరెంటు లేక అంధకారంలోనూ బతుకమ్మల ఆటలను మహిళలు కొనసాగించారు. సెస్ సిబ్బంది వర్షంలోనూ విద్యుత్ స్తంభాలు ఎక్కి మరమ్మతులు చేసి పునరుద్ధరించారు.

మహాగౌరి అలంకారంలో అమ్మవారు

వేములవాడ టౌన్, అక్టోబర్ 10: దేవీశరన్నవరాత్రోత్సవాల సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో కొలువుదీరిన అమ్మవారు గురువారం ఎనిమిదో రోజు మహాగౌరి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. నాగిరెడ్డి మండపంలో చండీ హోమం వైభవోపేతంగా నిర్వహించారు. రాత్రి అమ్మవారు పట్టణ పురవీధుల్లో నంది గరత్మంతుని వాహనంపై విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. అమ్మవారిని వేదమంత్రాల మధ్య పురవీధుల గుండా ఊరేగించారు. ఆది దంపతులు, శ్రీలక్ష్మీ సమేత అనంతపద్మనాభ స్వామి వార్లు నంది గరత్మంతుని వాహనంపై ఊరేగారు. సాక్షాత్తూ మహాగౌరి అలంకార రూపంలో భక్తులను కటాక్షించారు. అనంతరం అమ్మవారి అలంకరణ రూపాన్ని స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఆలయంలో ప్రదక్షిణ చేయించి పురవీధుల గుండా ఊరేగించారు. అధికారులు, వివిధ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.


మహాగౌరి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

నేడు తెప్పోత్సవం

వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో నిర్వహించే శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ ధర్మగుండంలో అమ్మవారి తెప్పోత్సవం వైభవంగా నిర్వహిస్తామని ఆలయ అధికారులు వెల్లడించారు. ఉదయం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం రాత్రి ధర్మగుడంలో అర్చకుల వేదమంత్రాలమధ్య అమ్మవారు ధర్మగుండంలో తెప్పపై విహరిస్తారని అర్చకులు వెల్లడించారు.

వైభవంగా మహాపూజ

శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా రాజన్న ఆలయంలో గురువారం మహిషాసురమర్ధిని అమ్మవారికి రాత్రి మహాపూజను వైభవంగా నిర్వహించారు. ఆలయంలోగల మహిషాసురమర్ధని అమ్మవారికి రాత్రి స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు వేదమంత్రాలతో అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఇక్కడ ఆలయ అర్చకులు, వేదపండితులు, భక్తులున్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ తమ వినియోగదారులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన రుణ(గ్రహీతల సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణ(గ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణ(గ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీసు జారీ చేయబడినది. రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌మోక్ చేయుట బ్యాంకుకు తప్పనిసరి అయినది. ఆభరణాలను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికార్డ్ పద్ధతి లేని విధంగా" తేది: 21 అక్టోబర్, 2024న మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నెం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	హామీదారుల పేరు	సూచనాధరను	నికర బరువు	వినియోగదారు పేరు	కలెక్షన్ తేదీ	కలెక్షన్ మొత్తం
1	కోరుట్ల C2387 TG	xxxxxxxxxxxx8361	కుర్మ ఈశ్వర్	126003.5	కోరుట్ల C2387 TG	xxxx22.64xxxx	8362 22.18	కుర్మ ఈశ్వర్	07-జూన్-24	22.64 22.18
2	కోరుట్ల C2387 TG	xxxxxxxxxxxx2644	దుంపల ప్రదీప్	156112	కోరుట్ల C2387 TG	xxxx30.72xxxx	2644 30.14	దుంపల ప్రదీప్	24-సెప్టెంబర్-24	30.72 30.14
3	జగిత్యాల	xxxxxxxxxxxx3900	కటకం హేమలత	34613	జగిత్యాల	xxxx8.2xxxx	3900 8.1	కటకం హేమలత	24-సెప్టెంబర్-24	8.2 8.1
4	జగిత్యాల	xxxxxxxxxxxx3556	షేక్ షాజిదా	37428	జగిత్యాల	xxxx10.5xxxx	3556 9.2	షేక్ షాజిదా	06-సెప్టెంబర్-24	10.5 9.2
5	కోరుట్ల C2387 TG	xxxxxxxxxxx9987	కోడూరి సుధీర్ కుమార్	94685	కోరుట్ల C2387 TG	xxxx19.7xxxx	9987 19.3	కోడూరి సుధీర్ కుమార్	26-ఆగస్టు-24	19.7 19.3
6	కమాన్ బ్రాంచ్ KA KRN TG	xxxxxxxxxxx3109	గుగులోతు సురేష్ నాయక్	99797	కమాన్ బ్రాంచ్ KA KRN TG	xxxx20xxxx	3109 19.8	గుగులోతు సురేష్ నాయక్	24-ఆగస్టు-24	20 19.8
7	కమాన్ బ్రాంచ్ KA KRN TG	xxxxxxxxxxx4752	మహమ్మద్ సమీర్ అహ్మద్ ఖాన్	63055	కమాన్ బ్రాంచ్ KA KRN TG	xxxx14.9xxxx	4752 14.7	మహమ్మద్ సమీర్ అహ్మద్ ఖాన్	24-ఆగస్టు-24	14.9 14.7
8	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxx0786	నక్కా నాగరాజు	70065	సిరిసిల్ల KRN TG	xxxx18.51xxxx	0786 11.76	నక్కా నాగరాజు	18-మార్చి-24	18.51 11.76
9	జగిత్యాల	xxxxxxxxxxx6170	మహమ్మద్ గౌసొద్దీన్	120227	జగిత్యాల	xxxx24.9xxxx	6170 24.9	మహమ్మద్ గౌసొద్దీన్	26-ఆగస్టు-24	24.9 24.9
10	పెద్దపల్లి	xxxxxxxxxxxx6062	సుంకరి రూపా వాణి	133974	పెద్దపల్లి	xxxx23.6xxxx	6062 23.12	సుంకరి రూపా వాణి	07-జూన్-24	23.6 23.12
11	పెద్దపల్లి	xxxxxxxxxxxx9027	గంటా రాజు	119770	పెద్దపల్లి	xxxx23.3xxxx	9027 22.36	గంటా రాజు	24-సెప్టెంబర్-24	23.3 22.36
12	రామగుండం	xxxxxxxxxxxx5016	మల్లేష్ ఏల్పుల	45279	రామగుండం	xxxx9.5xxxx	5016 9.3	మల్లేష్ ఏల్పుల	24-సెప్టెంబర్-24	9.5 9.3
13	రామగుండం	xxxxxxxxxxx4618	గంధం శ్రీనివాస్	63263	రామగుండం	xxxx8.98xxxx	4618 8.98	గంధం శ్రీనివాస్	24-సెప్టెంబర్-24	8.98 8.98

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/వేలం తేదీని మార్చుటకు https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం. వరకు వెబ్‌సైట్ https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్.

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ తమ వినియోగదారులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన రుణ(గ్రహీతల సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణ(గ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణ(గ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీసు జారీ చేయబడినది. రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌మోక్ చేయుట బ్యాంకుకు తప్పనిసరి అయినది. ఆభరణాలను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికార్డ్ పద్ధతి లేని విధంగా" తేది: 21 అక్టోబర్, 2024న మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నెం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	హామీదారుల పేరు	సూచనాధరను	నికర బరువు	వినియోగదారు పేరు	కలెక్షన్ తేదీ	కలెక్షన్ మొత్తం
1	కోరుట్ల C2387 TG	xxxxxxxxxxxx8361	కుర్మ ఈశ్వర్	126003.5	కోరుట్ల C2387 TG	xxxx22.64xxxx	8362 22.18	కుర్మ ఈశ్వర్	07-జూన్-24	22.64 22.18
2	కోరుట్ల C2387 TG	xxxxxxxxxxxx2644	దుంపల ప్రదీప్	156112	కోరుట్ల C2387 TG	xxxx30.72xxxx	2644 30.14	దుంపల ప్రదీప్	24-సెప్టెంబర్-24	30.72 30.14
3	జగిత్యాల	xxxxxxxxxxxx3900	కటకం హేమలత	34613	జగిత్యాల	xxxx8.2xxxx	3900 8.1	కటకం హేమలత	24-సెప్టెంబర్-24	8.2 8.1
4	జగిత్యాల	xxxxxxxxxxxx3556	షేక్ షాజిదా	37428	జగిత్యాల	xxxx10.5xxxx	3556 9.2	షేక్ షాజిదా	06-సెప్టెంబర్-24	10.5 9.2
5	కోరుట్ల C2387 TG	xxxxxxxxxxx9987	కోడూరి సుధీర్ కుమార్	94685	కోరుట్ల C2387 TG	xxxx19.7xxxx	9987 19.3	కోడూరి సుధీర్ కుమార్	26-ఆగస్టు-24	19.7 19.3
6	కమాన్ బ్రాంచ్ KA KRN TG	xxxxxxxxxxx3109	గుగులోతు సురేష్ నాయక్	99797	కమాన్ బ్రాంచ్ KA KRN TG	xxxx20xxxx	3109 19.8	గుగులోతు సురేష్ నాయక్	24-ఆగస్టు-24	20 19.8
7	కమాన్ బ్రాంచ్ KA KRN TG	xxxxxxxxxxx4752	మహమ్మద్ సమీర్ అహ్మద్ ఖాన్	63055	కమాన్ బ్రాంచ్ KA KRN TG	xxxx14.9xxxx	4752 14.7	మహమ్మద్ సమీర్ అహ్మద్ ఖాన్	24-ఆగస్టు-24	14.9 14.7
8	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxx0786	నక్కా నాగరాజు	70065	సిరిసిల్ల KRN TG	xxxx18.51xxxx	0786 11.76	నక్కా నాగరాజు	18-మార్చి-24	18.51 11.76
9	జగిత్యాల	xxxxxxxxxxx6170	మహమ్మద్ గౌసొద్దీన్	120227	జగిత్యాల	xxxx24.9xxxx	6170 24.9	మహమ్మద్ గౌసొద్దీన్	26-ఆగస్టు-24	24.9 24.9
10	పెద్దపల్లి	xxxxxxxxxxxx6062	సుంకరి రూపా వాణి	133974	పెద్దపల్లి	xxxx23.6xxxx	6062 23.12	సుంకరి రూపా వాణి	07-జూన్-24	23.6 23.12
11	పెద్దపల్లి	xxxxxxxxxxxx9027	గంటా రాజు	119770	పెద్దపల్లి	xxxx23.3xxxx	9027 22.36	గంటా రాజు	24-సెప్టెంబర్-24	23.3 22.36
12	రామగుండం	xxxxxxxxxxxx5016	మల్లేష్ ఏల్పుల	45279	రామగుండం	xxxx9.5xxxx	5016 9.3	మల్లేష్ ఏల్పుల	24-సెప్టెంబర్-24	9.5 9.3
13	రామగుండం	xxxxxxxxxxx4618	గంధం శ్రీనివాస్	63263	రామగుండం	xxxx8.98xxxx	4618 8.98	గంధం శ్రీనివాస్	24-సెప్టెంబర్-24	8.98 8.98

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/వేలం తేదీని మార్చుటకు https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం. వరకు వెబ్‌సైట్ https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్.

పారిశుధ్య కార్మికులకు చీరల అందజేత

ఇందిరా మహిళా శక్తి లక్ష్యం చేరుకోవాలి

కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ప్రభుత్వ ప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతినిధులు

చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకం లక్ష్యాన్ని చేరుకోవాలని పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ టాన్ కేశర్ ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ అప్లికేషన్లు, ఇందిరా మహిళా శక్తి పథకం అమలు తీరుపై హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, డీపీవోలు, మ